



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 09 ఆగస్టు 2025

పేజీలు 9


# గూగూడులో గూడుపుఠాణీ!



04

అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా “మేజర్ న్యూస్” కు అందిన సమాచారం... మేరకు గూగూడు లో గూడుపుఠాణి వ్యవహారం కొంచెం కొంచెం గా వెలుగులోకి వస్తున్నది.

■ శింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్

## స్వామి ఆస్తులు, ఆదాయంపై కన్నేసిన కర్కోటకులు?

- హుండీ తరలింపు వీడియోపై అధికారుల ముసుగు
- ఆ సందిగ్ధం వీడకనే భో భూ”మాయలు
- దాతలు ఇచ్చిన భూదానంలో అయోమయం
- పరుల చేతుల్లోకి స్వామివారి విలువైన భూములు
- జాగ్రత్త వహించకుంటే భక్తుల తిరుగుబాటుకు అవకాశాలు
- మేజర్ న్యూస్ చేతుల్లోకి విలువైన సమాచారపు రికార్డులు

తాడు బొంగరం గిరా గిరా అంటే పరీక్ష నిర్వహించేది మేమే,.. పరీక్ష రాసేది మేమే,.. ఆ పరీక్షకు సంబంధించిన జవాబు పత్రానికి మార్కులు వేసేది మేమే... అంతా మేమే, అంతటా మేమే.. అన్న చందంగా ఆ ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో వ్యవహారం తయారైందట. దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నారో లేదో తెలియదు కానీ దేశంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన నార్పల మండలంలో కొలువుదీరిన గూగూడు కుళాయి స్వామి ఆస్తులు ఆదాయంపై కొందరు కర్కోటకులు కన్నేశారని తెలిసింది.



## జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్

### 76 ఓపెన్ డ్రింకింగ్ కేసులు... 44 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు : జిల్లా ఎస్పీ.జగదీష్

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వ్యాప్తంగా పోలీసులు 76 ఓపెన్ డ్రింకింగ్ కేసులు... 44 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ.జగదీష్ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేస్తూ ఆయా పోలీసులు స్పెషల్ డ్రైవ్ కొనసాగిస్తున్నారన్నారు. గడచిన 24 గంటల్లో రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై జిల్లాలో 626 ఎం.వి కేసుల నమోదు చేశారు. రూ.2,27,046, జరిమానాలు వేశామని జిల్లా ఎస్పీ తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న 42 పోలీసు స్టేషన్ల పరిధిల్లో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీ, చేపట్టినట్టు తెలియజేశారు. రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి రోడ్డు భద్రతా నిబంధలలో భాగంగా... వాహన చోదకుల వద్ద డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి అని ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్ ...

మిగతా 3లో

## 11 నుంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు



- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం
- రోగులు సద్వినియోగం చేసుకోండి

08

## హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ పనుల పరిశీలన..

జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

08





# రెచ్చిపోతున్న వడ్డీ వ్యాపారులు!

గత కొన్ని రోజులుగా జలగల్లా, వడ్డీ వసూలు

- డబ్బు ఇవ్వని పక్షంలో చిత్రహింసలకు గురి చేస్తున్న వడ్డీ వ్యాపారులపై పూర్తిస్థాయిలో చర్యలు శూన్యం

### జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని బాధితులు ఆవేదన

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.

అనంతపురం నగరంలో రోజురోజుకు వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలు శృతిమించిపో తున్నాయి. మచ్చుకు కొన్ని, కొద్ది రోజుల క్రితం వడ్డీ కట్టలేదని బంగారం షాపుల వద్ద విచక్షణా రహితంగా డబ్బులు ఇవ్వని వ్యక్తిపై దాడి చేసిన పరిస్థితి వారిపై చిన్న చిన్న కేసులు పెట్టి వదిలేశారని సమాచారం.

నాలుగు రోజుల క్రితం అనంతపురం నగర శివారులోని ఒక వ్యక్తి తనకు వడ్డీ వ్యాపారులు ఇబ్బంది పెడుతున్నారని తనకు రక్షణ ఇవ్వకపోతే తన ఇంటికి వచ్చి చంపేస్తారని ఆవేదన వ్యక్తం చేసిన బాధితుడు సాక్షాత్తు పోలీసుల ముందే పెట్రోల్ పోసుకొని చనిపోతానని పోలీసులకు శరణ కోరిన పరిస్థితి. రెండు రోజుల క్రితం అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో సెంట్రల్ బ్యాంకులో చిరుద్యోగి అధిక వడ్డీలు కట్టలేనని తన భార్య పిల్లలు ఏమైపోతారోనని ఆందోళన చెంది బ్యాంకు లోనే బాత్రూంలో ఉరి వేసుకున్న పరిస్థితి. నగరంలో ప్రతిరోజు ఇలాంటి సంఘటనలు తారాస్థాయికి చేరినప్పుడు మాత్రమే బయటకు వస్తున్నాయి లోపల చాలామంది బాధితులు, ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా అనంతపురం నగరంలోని వినాయక నగర్ రాణి నగర్ బుడ్డప్ప నగర్, కమలానగర్ టీవీ టవర్ సమీపంలో చాలామంది చక్రవడ్డీ బారువడ్డీ పేరుతో ప్రజలను హింసిస్తున్నారు లక్ష రూపాయలు వడ్డీకి ఇస్తే రెండు నెలల్లో వారం వడ్డీ నెపంతో 2 లక్షల వసూలు చేస్తున్న దుస్థితి అనంతపురం నగరంలో చోటుచేసుకుంది వీరికి పూర్తిస్థాయి అండదండలు ఉండడం వల్ల ఎవరు వీరి జోలికి వెళ్లాలంటే భయపడుతున్న పరిస్థితి.

మిగతా 2లో



## అధికారంలోకి వచ్చిన ఏడాదిలో... హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని రెండింతలు పెంచాం

### రాష్ట్రానికి మంత్రి నైనా ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి మొదటి కూలిగానే పనిచేస్తా

### రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పనులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

వజ్రకరూర్, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని రెండింతలు పెంచామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం వజ్రకరూరు మండలం శ్రీరామ నగర్ మజారా పదవ వార్డు (బోడిసానిపల్లి ) గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి, నాగ ప్రతిష్ట, ధ్వజస్తంభ శిఖర, గ్రామశిల ప్రతిష్ట, శ్రీరామనగర్ కాలనీ ప్రారంభోత్సవ కార్యక్ర మానిలో మంత్రి పయ్యావుల ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేశవ్ మాట్లాడు తూ ఈ శుభకార్యంలో పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి గుడి ప్రారంభోత్సవం అదేవిధంగా కొత్తగా ఒక గ్రామం 40 ఇళ్లు నివసించేలా ఏర్పాటు చేసుకోవడం ఆనందదా యకమన్నారు.

మిగతా 3లో




## లిక్కర్ గోడౌన్‌లో మద్యం సరుకు దింపుతుండగా కార్మికుడు మృతి

### రూరల్ పోలీసులు కేసు నమోదు విచారణ.

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని రూరల్ పరిధిలో లిక్కర్ గోడాన్లో లిక్కర్ గోడౌన్ లోకి వాహనాల నుంచి లిక్కర్ స్టాక్ దింపుతుండగా స్టాక్ మీద పడి బోజ్నాథ్, కార్మికుడు మృతి చెందాడు. లిక్కర్ గోడౌన్ అధికారుల సమాచారం మేరకు రూరల్ పోలీసు లు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. బాడీని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని అనంతపురం తాటిచెర్ల రైల్వే స్టేషన్లో మధ్యలో గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. గమనించిన స్థానికులు విషయాన్ని రైల్వే పోలీసులకు అందించారు. దీంతో రైల్వే ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడు 30 నుంచి 35 సంవత్సరాల లోపు ఉంటాడని వారు తెలిపారు. అతను నల్ల రంగు ప్యాంటు, నలుపు ఎరుపు నీలపు రంగు చక్స్ షర్ట్ వేసుకొని ఉన్నాడని అతని వద్ద ఎలాంటి ఆనవాళ్లు లభించలేదని వారు స్పష్టం చేశారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించడం జరిగిందన్నారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రెచ్చిపోతున్న వడ్డీ వ్యాపారులు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

నడిరోడ్డులో బట్టలు విప్పి కొట్టిన డబ్బులు కట్టలేని పరిస్థితిలో తామేమి చేయలేమని నిస్సహాయ స్థితిలో అధికారులను ఆశ్రయించిన మేము చనిపోతామని ఆవేదన వ్యక్తం చేసిన న్యాయం చేసే వారే లేరని బాధితులు ఎవరికి, చెప్పుకోవాలో తెలియక ఉంటున్న పరిస్థితి. ఎవరైనా అత్యధిక వడ్డీకి ఇచ్చినవారు బాధితులను ఇబ్బంది పెడితే, బట్టలు ఊడదీసి కొడతామని చెప్పిన పోలీసు వారు పూర్తిస్థాయిలో బాధితుల వద్దకు వెళ్లి వారి ఆవేదన తీర్చాలని బాధితులు కోరుకుంటున్న పరిస్థితి ఇప్పటికైనా జిల్లా ఎస్పీస్పందించి అత్యధిక వడ్డీలు వేధిస్తున్న వారిపై గట్టిగా నిఘా,ఉంచి ప్రత్యేక అధికారిగా ఎవరినైనా నియమిస్తే పూర్తి స్థాయిలో వీరి ఆగడాలు తగ్గుతాయని బాధితులు వేడుకుంటున్నారు.

## ఆర్డిటి ఎఫ్సిఆర్ఎ రెన్యువల్ చేయడానికి సహకరించాలని ధర్నా




**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణము నందు టీ సర్కిల్లో సుమారు గంటపాటు రోడ్లు దిగ్బంధం చేయడం జరిగింది. రాజకీయ పార్టీలకు అతీతంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వారి ఆధ్వర్యంలో ఆర్డిటి ఎస్సిఆర్ఏ రెన్యువల్ చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి ఎఫ్సిఆర్ఏ రెన్యువల్ చేయడానికి సహకరించాలని ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఉధృతమైన పరిస్థితి ఏర్పడడంతో పట్టణ పోలీసు వారు జోక్యం చేసుకుని అరెస్ట్ చేసి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమాలు ఉధృతం చేయడానికి ప్రజలు భారీ ఎత్తున సహకరించినందున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### రికార్డ్ స్థాయిలో.. ఎంతో శ్రమకోర్చి...

# హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేశాం

### రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

### వజ్రకరూరు మండలం రాగులపాడు వద్ద ఉన్న పంప్ హౌస్ ను పరిశీలించిన ఆర్థిక మంత్రి



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** రికార్డ్ స్థాయిలో కేవలం 100రోజుల్లో ఎంతో శ్రమకోర్చి హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేశామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు వద్ద ఉన్న పంప్ హౌస్ ను మంత్రి పయ్యావుల పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కేశవ్ మాట్లాడుతూ రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద ప్రతిరోజు 8 నుంచి 10 పంపుల వరకు పనిచేస్తున్నాయన్నారు. వర్షాలు ఎక్కువ వచ్చిన రోజు కంట్రోల్ కోసం తగ్గించడం, తర్వాత వెంటనే పది పంపులు పెంచే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే వందరోజుల లక్ష్యాన్ని చేదించి, ఒకే దగ్గర, ఉరవకొండ ప్రాంతంలోనే దాదాపు రెండు 270 ఎక్స్ వేటర్లు ఒక కాంట్రాక్టర్ తో, దాదాపు అంతే స్థాయిలో రెండవ కాంట్రాక్టర్ తో పనుల వేగవంతానికి చర్యలు చేపట్టడంతో ఈరోజు హంద్రీనీవా కాలువ నీటి సామర్థ్యాన్ని రెట్టింపు చేసుకోగలిగామన్నారు. డిస్ట్రిబ్యూటర్లను ఏ విధంగా చేయాలి, పిల్ల కాలువలకు నీరు ఎలా తీసుకువెళ్లాలి అన్నదానిపై దృష్టి పెడతామన్నారు. హంద్రీనీవా మీద ఉన్న అన్ని ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరలో పూర్తిచేసి జిల్లా రైతాంగం రుణం తీర్చుకుంటామన్నారు. వైయస్ జగన్ 2019లో ఉరవకొండ జల దీక్షకు వచ్చి మూడు నెలల్లో హంద్రీనీవా పనులు ప్రారంభిస్తామని చెప్పి, ఐదు నెలల్లో కనీసం గంప మట్టి తీయలేదన్నారు. కూటమి ప్రభుత్వానికి జిల్లా యంత్రాంగం పట్ల నిబద్ధత, చిత్తశుద్ధి ఉందని గుర్తు చేశారు. హంద్రీనీవా కాలువ ద్వారా వస్తున్న కృష్ణా జలాలతో పిఏబిఆర్ డ్యామ్ ను నింపుతున్నామని, జిల్లా మొత్తానికి నీటిని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. వ్యవస్థలో ఎక్కడ తక్కువైతే అక్కడ నీరు వాడుకునేటట్టు పిఏబిఆర్ కు తీసుకొచ్చి, తుంగభద్రలో పది టీఎంసీలు పడుతున్నాయని, అవసరమైనంత మేరకు వాటిని కూడా సర్దుబాటు చేసేలా తీసుకెళ్తామన్నారు. పిఏబిఆర్ ని, ఆ తరువాత ఎంపీ ఆర్ ని బలోపేతం చేస్తామని, జిల్లాలో ఉన్న ప్రతి రిజర్వాయర్ కు , అవకాశం ఉన్న ప్రతి చెరువుకు నీరు అందించే విధంగా హంద్రీనీవాను రూపు దిద్దుతామన్నారు. సాధ్యమైనంత తొందరగా అన్ని పనులు పూర్తి చేయాలని ప్రయత్నిస్తున్నట్లు, ఉరవకొండ నియోజకవర్గంలో ఉన్న పిల్ల కాలువల అభివృద్ధికి అన్ని రకాల ప్రతిపాదనలు సిద్ధమైనట్లు, వాటిని కూడా అతి త్వరలో మంజూరు చేసి ఆ పనులను కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు

## పాలాభిషేకం చేసిన నాయి బ్రాహ్మణులు

### కూటమి ప్రభుత్వానికి నాయి బ్రాహ్మణులు రుణపడి ఉంటాం : మల్లికార్జున స్వామి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు చిత్రపటాలకు నాయి బ్రాహ్మణ సోదరులు శుక్రవారం పాలాభిషేకం చేశారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయి బ్రాహ్మణులు ఎన్టీఆర్ విగ్రహానికి సత్కరించి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ అధ్యక్షులు, రవి, గౌరవ అధ్యక్షులు మల్లికార్జున స్వామి, గుండి గాని నరసింహులు, సుధాకర్, తిమ్మప్ప, జగన్నాథ్ యోగానంద, మోహన్ ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో నాయి బ్రాహ్మణులకు సెలూన్ నిర్వహిస్తున్న షాపులకు 150 విద్యుత్ యూనిట్లో ఉచితంగా గతంలో కల్పించిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెంటనే నాయి బ్రాహ్మములకు 200 ఉచిత విద్యుత్ యూనిట్లు పెంచడం నిరుపేద కుటుంబాలకు సంబంధించిన నాయి బ్రాహ్మణులను, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆదుకోవడంతో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబుకు నాయి బ్రాహ్మణులు రుణపడి ఉంటామని వారు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో నాయి బ్రాహ్మణులకు బీసీ కార్పొరేషన్ ద్వారా, కులవృత్తి తదితర పనిముట్లను అందించాలని, బీసీ కులంలో పూర్తిగా వెనుకబడిన నాయి బ్రాహ్మణ కులాన్ని ప్రోత్సహించి, నాయి బ్రాహ్మణులను ఆర్థికంగా, ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేను నాయి బ్రాహ్మణ కుల సంఘాలు విజ్ఞప్తి చేశారు. అనంతరం నాయి బ్రాహ్మణ కులస్తులు ఎమ్మెల్యే సురేంద్రబాబు నియోజకవర్గ అభివృద్ధితో పాటు, నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి తోడ్పడాలని నాయి బ్రాహ్మణ కులస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12, 13వ తేదీలలో జరుగు సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### నియోజకవర్గ సమస్యలపై నిన్న జరిగిన మహాసభలో పలు తీర్మానాలు ఆమోదం

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ :




**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 12, 13వ తేదీలలో అనంతపురం నగరంలో జరుగు సిపిఐ 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ సహాయ కార్యదర్శి నరసింహులు పిలుపునిచ్చారు. ఈరోజు అనంతపురం రోడ్డులోని సిపిఐ కార్యాలయంలో కళ్యాణదుర్గం బ్రహ్మసముద్రం మండల కార్యదర్శిలు ఆంజనేయులు, నాగరాజు నాయక్, పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్ తో కలిసి పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అనంతపురంలో ఈ నెల 12న బహిరంగ సభ 13న ప్రతినిధుల మహాసభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. నిన్నటి దినం కళ్యాణదుర్గంలో జరిగిన 21వ నియోజకవర్గ మహాసభలు లో ప్రజా సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదించినట్లు చెప్పారు. జీడిపల్లి, బిటిపి కాలువ భూసేకరణ తక్షణం పూర్తి చేసి పనులు మొదలుపెట్టి 114 చెరువులకు నీళ్లు నింపాలని, దీని సాధన కోసం సిపిఐ పోరాటాలు కొనసాగిస్తుందని తీర్మానం చేసినట్లు చెప్పారు. తిమ్మసముద్రం లోని 1100ఎకరాల ఏపీఐఐసీ భూమిలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం మౌలిక సదుపాయాలు కల్పించి, స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఉద్యమించాలని మహాసభలో తీర్మానం అమోదం పొందిందన్నారు. నియోజకవర్గంలో రోడ్ల దుస్థితి అధ్వానంగా ఉన్నదని, రోడ్లు వేసేదాకా స్థానిక ప్రజలతో కలిసి ఆందోళన నిర్వహించాలని తీర్మానం చేసినట్లు చెప్పారు. ఉపాధి అవకాశాలు లేని సోలార్ ప్రాజెక్టులకు బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తూ అడ్డుకోవాలని వీటితో పాటు మరో ఐదు తీర్మానాలను మహాసభలో ఆమోదించినట్లు వారు తెలియజేశారు.

## మండల అనుబంధ కమిటీ ఏర్పాటుకు తరలిరండి: సింగల్ విండో అధ్యక్షుడు గణేష్



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నేడు శనివారం ఉదయం 10 గంటలకు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ల ఆదేశాల మేరకు మండల అనుబంధ కమిటీ ఏర్పాటు చేయడానికి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ పంచాయతీ కన్వీనర్లు, మాజీ కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శిలు, పంచాయతీ అనుబంధ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, జడ్పిటిసి, మాజీ జెడ్పిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మండల తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, యూనిట్ ఇంచార్జీలు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, డీలర్లు, మార్కెట్ యాడ్ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు హాజరుకావాలని సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ తెలిపారు.

సూర్య



# హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని రెండింతలు పెంచాం

▸▸ మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమం జరిగినా అందులో పాలు పంచు కోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. 1994 నుం చి ఇప్పటివరకు రాజకీయ అభివృద్ధిలో, ప్రతి దశలో ప్రజలంతా నన్ను ఆశీర్వదిస్తూ వచ్చారని గుర్తు చేశా రు. రాజకీయ ఎదుగుదలలో ఇంతటి మహోన్నత స్థాయికి తీసుకురావడానికి సహకరించిన నాయకుల కు, నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని కేశవ్ తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి మొదటి కూలిగానే పనిచేస్తానని తెలిపారు. మీ అందరి ఆశలు, ఆకాంక్షల్ని తీర్చడానికి భగవం తుడు శక్తి ఇచ్చిన మేరకు తాను పనిచేస్తానన్నారు. మనుషులకు చేపలు తెచ్చి పెట్టడం కాదు. చేపలు పట్టడం నేర్పించమని కార్ల్ మార్క్స్ చెప్పారని, మనుషులను వారి కాళ్ళపై వారు నిలబడేలా చేయాలన్నారు. ఈరోజు హంద్రీనీవా ప్రధాన కాలువ పూర్తి చేశామని, తరువాత పిల్ల కాలువలకు వెళతామని, రోడ్లు వేస్తున్నామని, పాఠశాల భవనాలను రూపుదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చామని, పెన్షన్లను రూ 4000 కు పెంచామని గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేయడంలో రూపాయి ఎలా తీసుకురావాలి, ఎలా ఖర్చు పెట్టాలో నేర్పించే



మహిళలే తనకు స్ఫూర్తి అని చెప్పారు.రూ 10 లక్షల కోట్ల అప్పు ఉండి,రూ లక్ష కోట్ల బిల్లులు ఉన్నా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పెన్షన్లు పెంపు పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, రైతుల జీవితాల్లో వెలుగులు రావాలని హంద్రీనీవా కాలువని వెడల్పు చేశామని, తాను వస్తూ కాలువలో కృష్ణా జలాలు చూస్తే ఎంతో సంతోషం వేసిందన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో అభివృద్ధిని ఇప్పటికే పరుగులు పెట్టిస్తున్నామని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో ఉరవకొండ పట్టణంలో 15 రోజులకు ఒక్కసారి నీళ్లు ఇచ్చేవారని, కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో, నూరు రోజుల్లోనే తాము పనిచేసి ప్రస్తుతం రోజు విడిచి రోజు పట్టడానికి తాగునీరు వచ్చేలా చర్యలు చేపట్టినట్లు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, తాము ప్రజల కోసమే కష్టపడుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధిని నిర్దేశిత ప్రణాళికతో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు.



## క్యాన్సర్‌తో హోంగార్డు మృతి..

### నివాళులు అర్పించిన ఆర్ఎస్ఐ, పోలీసు అధికారులు

### అంత్యక్రియల కోసం రూ. 10 వేలు ఆర్థిక సాయం

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పోలీస్, ఎంప్టీ సెక్షన్ విభాగంలో తాడిపత్రి రూరల్ పిఎస్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్న హోంగార్డు నాగరాజు గురువారం క్యాన్సర్‌తో హాస్పిటల్లో చికిత్స పొందుతూ చనిపోయాడు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ.జగదీష్ సంతాపం వ్యక్తం చేయడంతో పాటు అంత్యక్రియల ఖర్చుల కోసం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు. తాడిపత్రిలో ఉంచిన మృతదేహాన్ని ఆర్ఎస్ఐ జాఫర్ ఏఆర్ఎస్ఐ నాగేశ్వరరావు పిఎల్‌సి నారాయణస్వామితో పాటి తోటి హోంగార్డ్స్ సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు.

## జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్

▸▸ మొదటి పేజీ తరువాయి

ఫోర్ వీలర్ డ్రైవర్లు, సీటు బెల్టు ధరించాలనీ స్పష్టం చేశారు. వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడరాదనీ. మలుపులు తిరిగేటప్పుడు తప్పనిసరిగా సిగ్నల్ ఇవ్వవలెను అని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ - 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ, విజ్ఞప్తి చేశారు.



## నిరుపేదలకు ఇంటి పట్టాలు అందించాలి

### - ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి నాగరాజు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలంలోని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఎం దండోరా ఎంఆర్పిఎస్ ఉమ్మడి జిల్లాల ప్రచార కార్యదర్శి హెచ్ నాగరాజు తహసిల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నీళ్లు లేని నిరుపేదలు చాలామంది అర్హులు ఉన్నారని వీరందరికీ పట్టాలు మంజూరు చేసి ఇంటి నిర్మించాలని డిమాండ్ చేశారు. కేఎస్ బాబు ఆశీస్సులతో ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శిగా నాగరాజును ఎన్నుకున్నారు. అలాగే తాలూకా అధ్యక్షులుగా సమరసింహ, మండల అధ్యక్షులుగా లక్ష్మీనారాయణ, కనేకల్ యూత్ అధ్యక్షునిగా లాలు ప్రసాద్ ని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.



## టిడిపి సీనియర్ నాయకుడు మృతి

### కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పయ్యావుల కేశవ్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆవులెన్న గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకుడు గోనుగుంట్ల శంకర్ నారాయణ అలియాస్ శివయ్య ఆగస్టు 1వ తేదీ తేదీ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆవులన్న గ్రామానికి వెళ్లి మృతుడు శంకర్ నారాయణ స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం మృతునీ భార్యను కుమారులను కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి ఎనలేని సేవలు చేశారని, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఎంతో మంచివాడుగా మెలిగాడని తెలిపారు. అలాంటి వ్యక్తి మృతి చెందడంతో పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎస్ఐ శివ, మండల టిడిపి నాయకులు శిర్పి, శంకరయ్య, రాధాకృష్ణ, మల్లికార్జున, నరసాపురం మురళి, పెద్ద తిప్పయ్య, విరుపాపల్లి, రాధాకృష్ణ, సర్పంచ్ రామ్మోహన, త్రివేది నాయుడు, వెంకటస్వామి, ఎర్రి స్వామి, సుబ్బన్న, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం పూజలు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగన మల మండల వ్యాప్తంగా వరలక్ష్మి వ్రతం పూజలు ఏంతో ఘనంగా నిర్వ హించుకున్నారు. ముఖ్యంగా శ్రావణ మాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం హిందూ ఆచారంగా వస్తోంది..వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య,హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనదని చెప్పవచ్చును.వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. ఈ పూజలు తెలుగు మహిళలు అధికంగా కొలుస్తారు. ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహి స్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ఈ దేవతను పూజిస్తే అష్టఐశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసంగా చెబుతుంటారు.

## కత్తిమానుపల్లి గ్రామంలో మ్యానిఫెస్టో రీకాల్ చంద్రబాబు కార్యక్రమం



**యాడికి, మేజర్ న్యూస్ :** తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండలం కత్తిమానుపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు మ్యానిఫెస్టో రీకాల్ చంద్రబాబు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల దగ్గరికి వెళ్ళినప్పుడు జగనన్న సీఎం గా ఉన్నప్పుడు పథకాలు అన్నీ సక్రమంగా వాలంటీర్స్ ఇంటి దగ్గరికి తెచ్చి ఇచ్చే వారని ఇప్పుడు ఏ పథకం కావాలన్నా మండల ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా సమస్యలు తీరడం లేదని బాధపడ్డారు. ముఖ్యంగా మహిళలు మహిళా సంఘం రుణ మాఫీ, సున్నా వడ్డీలు, 45 సంవత్సరాల డబ్బులు పడేవి ఇప్పుడు అవన్నీ ఏమి లేవు అని వాపోయారు. మళ్ళీ ఈ పథకాలు కొనసాగాలంటే సీఎం గా జగనన్నే, ఎమ్మెల్యే గా పెద్దారెడ్డి అన్న నే గెలవాలని ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెన్నపూస వెంకట రామిరెడ్డి, మండల కన్వీనర్ ఎం సంజీవ రాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రవీంద్రారెడ్డి, లోకేశ్వర రెడ్డి, చంద్రాస రెడ్డి, సునీల్ రెడ్డి, సుధాకర్, శ్రీనాథ్, రాముడు, పుల్లయ్య, కృష్ణ రెడ్డి, నరేష్, చిన్న శ్రీరాములు, నారాయణ, వెంకటరామిరెడ్డి, దేవనాథ రెడ్డి, బాలన్న, వెంకట రాముడు, కంబగిరి రాముడు, కృష్ణ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంజునాథ స్వామి ఆలయంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో శుక్రవారం వైభవంగా వరలక్ష్మి వ్రతం పూజా కార్యక్రమంలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వరలక్ష్మి పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజలో పాల్గొన్న మహిళలకు దేవాలయ కమిటీ సభ్యులు రవికె, గాజులు పూజా సామాగ్రి అందించారు. పురోహితులు మహిళల చేత వరలక్ష్మి వ్రత కల్ప పూజా కార్యక్రమం చేయించారు. రాత్రికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఉపాధి హామిలోని సమస్యలు పరిష్కరించండి.. సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనశల నియోజకవర్గం లోని పుట్లూరు మండలం లోని అరకటివేముల గ్రామ సభలో జాతీయ రీసర్చ్ అధికారులు డాక్టర్ సాంబశివరావు, నవ్య అధికారులకు సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భం గా సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ వామపక్ష పార్టీల పోరాటాలతో సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకం సామాన్య ప్రజలకు ఒక వరం లాంటిదని తెలిపారు.20 ఎకరాల సాగు భూమి ఉన్న రైతు కూడా వర్షాలు సరిగా పడక లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట సాగు చేసినా పంటలు పండక అప్పుల పాలవుతున్నారు. ఉపాది హామీ పనులకు పోతూ జీవనం కొనసాగిస్తున్నారు.అలాంటి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కొత్త చట్టాలు తెచ్చి శ్రామికులను ఇబ్బంది పెట్టడం సరికాదని తెలియజేశారు. ఉపాధి హామీ పనులు రెండు పూటల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బలరాముడు, ఓబుళపతి, నారాయణ, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# మా జీవితాలింతేనా ?

- వేలల్లో పెళ్లి కానీ ప్రసాదులు
- ప్రభుత్వ, సాఫ్ట్వేర్ ఉద్యోగం ఉండాలంటున్న యువతులు
- ఆరంకెల జీతం ఉంటేనే మూడు ముళ్ళకు సిద్ధం
- చిన్నపాటి ఉద్యోగాలు సాంప్రదాయ కుల వృత్తులకు ముఖం చాటేస్తున్న ఆడపిల్లలు
- మూడు పదులు దాటిన పెళ్లి కోసం తప్పని నిరీక్షణ
- ఉద్యోగం ఉండి బట్టతల వంటి లోపాలున్న వెనుకడుగు వేస్తున్న వైనం
- పెళ్లి కాక ఎందరికో కన్నీళ్లు మిగిలిస్తున్న పెళ్లిళ్లు
- పెళ్లిళ్ల సీజన్ సందర్భంగా ప్రత్యేక కథనం



## పెళ్లి కాక మనోవేదనలో మ'గోడు'

**హిందూపురానికి చెందిన ఓ యువకుడు సాంప్రదాయంగా వచ్చిన వృత్తిని స్వీకరించాడు. అందం చందం అంతా ఓకే. నెలకు రూ.30 వేలు సంపాదిస్తున్నాడు. 25వ ఏట నుంచి వివాహ సంబంధాలు చూస్తున్నారు. ఇప్పటికి 36 సంవత్సరాలు పెళ్లి చూపులకు కూడా నోచుకోలేదు. అతడు చేసే వృత్తి గురించి చెప్పగానే ఆ ఉద్యోగమా.... అంటూ అవతలి వైపు నుంచి పెళ్లి ప్రస్తావనే ఆగిపోతోంది.**

శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:

ధర్మవరంకు చెందిన ఓ యువకుడు వ్యాపారం ద్వారా ప్రతినెల రూ. లక్షలు సంపాదిస్తున్నారు. సొంత ఇల్లు స్థలాలు సైతం ఉన్నాయి. అయినా పెళ్లి కుదరడం లేదు. వ్యాపారం చేసుకునే వారికి ఇవ్వం... ఒకవేళ వ్యాపారం తలకిందులు అయితే మా బిడ్డ పరిస్థితి ఏం కాను అంటూ అమ్మాయి తరపు వారు తెగేసి చెబుతున్నారు.

మరో యువకుడు తన తండ్రి ద్వారా సంక్రమించిన ఓ ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తున్నారు. అతని జీతం రూ. 50,000 దాకా వస్తోంది. మళ్లీ ఉద్యోగం నుంచి తొలగించే ప్రసక్తి కూడా ఉండదు. ప్రస్తుతం ఆ ఉద్యోగి ఎన్ని ప్రయత్నాలు చేసినా పెళ్లి కుదరడం లేదు. ఆయన వయస్సు ప్రస్తుతం మూడు పదులు దాటిపోయింది. తల్లిదండ్రులు తమ కుమారునికి పెళ్లి చేయాలని చేయని ప్రయత్నం అంటూ లేదు. ఇప్పటికీ పెళ్లి కానీ ప్రసాద్ గా మిగిలిపోతున్నారు. సమాజంలో పురుషుడికి పెళ్లి పగటి కలలా మారుతోంది. అబ్బాయిలకు సాఫ్ట్వేర్ ఉద్యోగం లేదా ప్రభుత్వ ఉద్యోగం ఉంటేనే అమ్మాయిలు పెళ్లి పీటలు ఎక్కుతున్నారు. సమాజంలో స్త్రీ పురుషుల నిష్పత్తిలో వ్యత్యాసాలు రావడంతో అది పెళ్లిళ్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇలా ఒక సంబంధం విషయంలో అయితే పర్వాలేదు డజన్ల కొద్ది సంబంధాలది ఇదే పరిస్థితి దీనితో వివాహానికి సంబంధించి గతంలో అబ్బాయిలకు ప్రాధాన్యతలు ఉండగా అది తిరగబడి ఇప్పుడు ఆ అవకాశాలు అమ్మాయిలు చేజిక్కించుకున్నారు. సాంప్రదాయ వృత్తులైన వ్యవసాయం వడ్రంగి కుమ్మరి కమ్మరి మంగళ పౌరోహిత్యం తదితర వృత్తులు చేసుకునే యువకుల పెళ్లి పగటి కలలా మారింది. బేల్దారి టైలరింగ్ ఇతర చిన్న చిన్న పనులు చేసుకుం టూనో... స్థానికంగా చిరు జీతాలతో ఉద్యో గం చేసుకుంటూ.... గ్రామాల్లో ఉంటూ వ్యవసాయంపై ఆధారపడిన వారు పట్టణాల్లో స్థిరపడి వ్యాపారాలు చేసుకుంటునో... కూలి పనులు చేసుకునేవారికి కూడా పెళ్లి సంబంధాలు రాకపోవడంతో తీవ్ర నిరాశ నిర్వేదానికి గురవుతున్నారు. యుక్త వయసు వచ్చిన ప్రతి ఒక్కరికి పెళ్లంటే ఎంతో ఆశగా మారింది.

### మూడు పదులు దాటినా..

సహజంగా జీవితంలో స్థిరపడ్డాక పెళ్లికి అబ్బాయిలు సిద్ధపడతారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాఫ్ట్వేర్ ప్రొఫెషనల్ వ్యాపార ప్రముఖులైతేనో.... రూ. కోట్లల్లో ఆస్తులు ఉంటేనో... అది కూడా అబ్బాయిలు అందచందంగా ఉన్నారో లేదో చూసి మధ్యవర్తులు సంబంధాలు చూస్తున్నారంటే మగ పిల్లలకు పెళ్లి చేయాలంటే ఎంత కష్ట సాధ్యంగా తయారైందో చెప్పకనే తెలుస్తోంది.

### ఆడపిల్లల కుటుంబాల్లో విపరీత ధోరణిలు....

మారిన పరిస్థితులు కారణంగా పెళ్లి కావలసిన ఆడపి ల్లలకు భారీగా డిమాండ్ పెరిగింది. ఆడపిల్లలు విద్యావంతులు కావడంతో వారి ఆలోచనలు కూడా పెను మార్పులు వచ్చాయి. గతంలో లాగా కాకుండా తమ అభిరుచులకు తగిన వారైతేనే సంబంధానికి ఒకే చెబుతున్నారు. దీంతో సాదాసీదా ఉద్యోగం చేసే వారికి సాంప్రదాయ కులవృత్తులను నమ్ముకున్న వారికి పెళ్లిళ్లు అందని ద్రాక్ష పండులా మారిపోయింది.

### రూ.లక్షల్లో జీతాలు వచ్చినా... బట్టతల వంటి లోపాలున్నా....

అటు పెళ్లీడుకొచ్చిన అమ్మాయిలోనూ వారి తల్లిదండ్రులను విపరీతమైన ఆశలు ఆకాంక్షలు పెరిగిపోయాయి. లక్షల్లో వచ్చే జీతంతో పాటు... అబ్బాయి గుణగణాలు... వాడి అందం చందం చూసి ఓకే చెబుతున్నారు. దీంతో లక్షల్లో జీతం ఉన్న బట్టతల వంటి లోపాలుంటే అటువంటి వరిని పెళ్లి చేసుకోవడానికి అటు యువతులు ఆమె తల్లిదండ్రులు సైతం ముందుకు రావడం లేదు. దీంతో అటువంటి లోపాలు ఉన్నవారు కూడా పెళ్లికాక నిరీక్షణ తప్పడం లేదు. బట్టతల ఉన్న ఓ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కు ఏకంగా ఒకటిన్నర లక్ష జీతం వస్తోంది. బట్టతల అనే కారణంతో అమ్మాయిలు తరఫున పెళ్లికి నిరాకరిస్తున్నారు. అటువంటి వారు కూడా పెళ్ళికాని ప్రసాదుల్లో ఒకరుగా నిలిచిపోతున్నారు.



# క్షణికావేశం ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది.

## చిన్నపిల్లల గొడవ చావు దాకా వచ్చింది.

**మూడవ తరగతి పిల్లలు స్కూల్లో గొడవపడ్డారు,, ఆ గొడవను తల్లిదండ్రులు సీరియస్గా తీసుకున్నారు.... ఒకరినొకరు వాదులాడుకున్నారు.. ఈ గొడవ చిలికి చిలికి గాలివానగా, మారి గొడవపడ్డ చిన్నారి తండ్రి, ప్రాణం పోయేలా చేసింది. బంగారు భవిష్యతు ఉన్న ఆ చిన్నారి తండ్రిని కోల్పోయాడు.**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం సెట్టూరులో, ఇద్దరు చిన్నారులు మూడవ తరగతి చదువుతు న్నారు. స్కూల్లో ఒకరినగరు వాదలాడుకుని గొడవపడ్డారు. చిన్నారులు తెలిసి తెలియని వయసులో తమ తల్లిదండ్రులకు గొడవ విషయాన్ని చెప్పారు, ఈ గొడవను సీరియస్గా తీసుకున్న ఆ ఇద్దరు పిల్లల తల్లిదండ్రులు ఒకరినొకరు తీవ్రస్థాయిలో వాదలాడుకున్నారు అందులో ఒక చిన్నారి తండ్రి ప్రకాష్ కు తీవ్రస్థాయిలో దెబ్బలు తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ప్రకాష్ భార్య ఫిర్యాదుతో సెట్టూరు పోలీసులు కేసు నమోదు చేసి, హత్యకు పాల్పడ్డ నలుగురు నిందితులను కటకటాల వెనక్కి పంపారు. క్షణకావేశంతో జరిగిన గొడవ ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. తండ్రి అడుగుజాడల్లో నడవాల్సిన ఆ చిన్నారి భవిష్యత్తు కోసం ఎదురుచూస్తూ నిగత జీవిగా మారాడు. ఆ చిన్నారిని చూసిన స్థానికులు బంగారు భవిష్యత్తును కోల్పోవడం పై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ఆ నలుగురు నిందితులని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించి నట్లు కళ్యాణదుర్గం రూరల్ సీఐ నీలకంటేశ్వర మీడియాకు తెలియజేశారు.

# గూగూడులో గూడుపురానీ!!

▸▸ మొదటి పేజీ తరువాయి

కుల్లాయి స్వామి ఉరుసోత్సవం ముగిసిన వెంటనే హుండీల లెక్కింపు కార్యక్రమం కొనసాగింది. ఈ లెక్కింపు సమయంలోనే స్వామివారికి చెందిన ఓ హుండీ మూడో కంటికి తెలియకుండా తరలిపోతున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో హల్ చల్ అయింది. ఆ వీడియో ఆధారంగానే పలువురు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు వారికి అందిన సమాచారం మేరకు పలు కథనా లు ప్రచురించాయి. అయితే అప్పటికప్పుడు స్పందించిన ఆ ఆలయ ఈవో, మండల, రెవెన్యూ డివిజన్ అధికారులు పర్యటించి పరిశీలించి ఆ హుండీ ఎక్కడి నుండి ఎక్కడికి పోయింది, ఎవరు తీసుకెళ్లారు అందులో ఎంత మొత్తంలో డబ్బు, ఉందా లేదా అన్నది కూడా స్పష్టత లేకుండా సరైన ఆధారాలు లేకుండానే కాదు కాదు మీడియాకు చూపకుం డానే వారే చూసుకొని వారే పరిశీలించుకుని ఎక్కడ ఎలాంటి అపహరణ జరగలేదని, భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మీడియా వ్యవహరించకూడదని కూడా పలు సూచనలు సలహాలు ఇచ్చిపోయారు. అయితే ఆ హుండీ తరలింపు వీడియోపై నేటికీ సందేహాలు భక్తుల్లో నివృత్తి కావడం లేదని తెలుస్తోంది.

### ఇది ఇలా ఉండగానే.. దాతలు ఇచ్చిన భూదానంలో కిరికిరి అయోమయం

అత్యంత పవిత్రమైన ఆ కుల్లాయి స్వామి సన్నిధిలో కేవలం భక్తాదులు ఇచ్చే ధన, వస్తువు, నవధాన్యాల వితరణను మాత్రమే చూస్తున్నారు, అయితే లక్షలు కాదు కాదు.. రూ.కోట్లు అత్యంత విలువైన భూములను దానధర్మాలు చేశారన్న విషయం మాత్రం కొందరికే తెలుసు. అసలు ఆ దానధర్మలు చేసిన ఆ అత్యంత విలువైన భూములు ఎక్కడ ఉన్నాయి? ఏ పరిధిలో ఉన్నాయి, ఎంత మేరకు ఉన్నాయి అన్న రికార్డులు మాత్రం ఏ ఒక్కరు పరిశీలించడం లేదుకధా, ఆ వివరాలను సైతం అధికార "పాలకులు ఏ రోజు కూడా బహిర్గతం చేసిన పాపాన పోలేదు. అదే నేడు పరుల చేతుల్లోకి విలువైన ఆస్తులు పోతున్నాయంటూ అధికార పాలకులకు దుమ్మెత్తి పోసే ఆరోపణలు నిండుకుండిపోతున్నాయని తెలుస్తున్నది.



### "మేజర్ న్యూస్" బృందం చేతుల్లోకి విలువైన సమాచారం

అసలు గూగూడు కుళాయి స్వామి భూములు ఎక్కడ ఉన్నాయి, ఎవరి ఆధీనంలో ఉన్నాయి, ఆ భూముల నుండి వస్తున్న ఆదాయం ఎవరి ఖాతాలోకి వెళ్తుంది అన్న వివరాలను అధికారు లు భక్తులకు తెలియజేయక పోవడంలోనే దాగి ఉన్న ఆంతర్యం ఆ దేవుడికే ఎరుక, అయితే అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా "మేజర్ న్యూస్" బృందం చేతుల్లోకి స్వామివారికి చెందిన భూ దానవిక్రయాల రికార్డులు చేరువ వుతుండడం విశేషం.ఆ అత్యంత విలువైన సమాచారం ఆధారంగా "మేజర్ న్యూస్" మరో విలువైన కథనంతో పాఠకుల ముందుకు వస్తుందని సగర్వంగా తెలియజేస్తున్నాము.

## అనంతపురం వన్ టౌన్ సిఐగా నేడు బాధ్యతలు చేపట్టనున్న వెంకటేశ్వర్లు.

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం నగరంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి సిఐ వెంకటేశ్వర్లుగా నేడు బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. 60 రోజులుగా వన్ టౌన్ కి సీఐ లేకపోవడం వల్ల జిల్లా ఎస్పీ గారు వెంకటేశ్వర్లని అటాచ్డ్ సిఐగా బాధ్యతలు ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.




గత కొన్ని రోజులుగా వన్ టౌన్ పరిధిలో అధిక వడ్డీతో బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా బాధితులు ప్రతిరోజు స్టేషన్ కి వస్తూ ఉండడం, వన్ టౌన్ పరిధిలో రద్దీప్రాంతాలు ఎక్కువ ఉన్న దృష్ట్యా ఇన్చార్జి సిఐ గారి,ద్వారా బాధ్యతలు కొనసాగుతున్న, దృష్ట్యా వెంకటేశ్వర్లు గారిని సిఐగా చార్జ్ ఇచ్చినట్టు సమాచారం.

# బాలింతపై యువకుడు వికృత చేష్టలు

## నా దగ్గరికి రావాలని లేకపోతే చంపేస్తానని బెదిరింపులు




అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని నవోదయ కాలనీకి చెందిన షాకీర్, (35) వినాయక నగర్ లో గుజిరి షెడ్లో పనిచేస్తున్నాడు. షెడ్డు ఎదురుగా ఉన్న ఇంట్లోకి వెళ్లి ప్రతి రోజు తలుపు తడితే మద్యం మత్తులో గృహిణిలను ఇబ్బంది పెడుతున్నారు. సుత్తితో చంపడానికి కొట్టడానికి ప్రయత్నిస్తూ ఉన్నాడు. అందరినీ చంపే తనతో పడుకోవాలని బెదిరిస్తున్న పరిస్థితుల్లో మహిళలు ప్రతిరోజు ఇబ్బంది పడుతున్నారు. ఎదురింట్లో ఉన్న మహిళ కు నలుగురు పిల్లలు చివరివాడైన పిల్లాడు నాలుగు నెలల వయసు, ఆ చిన్నారి బాబుకు గుండెల్లో హెూల్ ఉండడంతో హాస్పిటల్ కి వెళ్తే ఆపరేషన్ చేయాలని చెప్పారు ఆ దుర్భర పరిస్థితుల్లో ఉన్న గృహినిపై మద్యం మత్తులో ఉన్న యువకుడు, షాకీర్ బెదిరించడంతో మహిళా ఆవేదన చెంది వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది వన్ టౌన్ పోలీసులు పూర్తిస్థాయిలో కౌన్సిలింగ్ చేసి విచారణ చేస్తున్నట్లు సమాచారం.

# స్త్రీకి సౌభాగ్యాన్ని ప్రసాదించే వరలక్ష్మీ వ్రతం

## – అత్యంత భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :శుక్రవారం మండల వ్యాప్తంగా మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. స్త్రీకి సౌభాగ్యాన్ని, అష్ట ఐశ్వర్యాలను, సుఖ సౌఖ్యాలను అందించే వ్రతం వరలక్ష్మీ వ్రతం అని, ఆదిదేవత వర లక్ష్మి దేవికి ప్రతి ఏటా శ్రావణమాసం పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహిస్తారు అన్నారు. శుక్రవారం నాడు మండల వ్యాప్తంగా దేవాలయాలు, ఇళ్లలో మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించారు. స్థానిక శ్రీ గణేశా హరిహర దేవాలయంలో శ్రీ మహాలక్ష్మి అమ్మ వారిని అష్ట మూలి కాద్రవ్యాలు, పంచా మృతాలు, సుగంధ ద్రవ్యాలతో అలంకరణలు, అభిషేకాలు, మహానీరాజనం, మహిళలకు ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించినట్లు పూజారి రఘునాథ్ శాస్త్రి తెలిపారు. తెల్ల వారు జాము నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి అమ్మవారిని దర్శించు కొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు..



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలో గురువారం రాత్రి కురిసిన వర్షాలు కారణంగా దెబ్బతిన్న ఈదుల వంక బ్రిడ్జి యుద్ధ ప్రతిపాదికన చేపట్టడానికి చర్యలు తీసుకున్నట్లు తెలుగదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. ముదిగుబ్బ మల్లేపల్లి రహదారి మీదుగా సుమారు 15 గ్రామా లకు చెందిన ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని, గురువారం రాత్రి కురిసిన వర్షాల కారణంగా బ్రిడ్జి ధ్వంసం కావడంతో సంబంధిత గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యారని, బ్రిడ్జి దెబ్బ తినడం వలన పై గ్రామాల చెందిన ప్రజ లు సుమారు 20 కిలో మీటర్లు చుట్టు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రజలకు ఏర్పడ్డ ఇబ్బందు లను తెలుసుకున్న ధర్మవరం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రజలకు ప్రత్యామ్నాయ ఏర్పా టు చేయాలంటూ ఆదేశించడంతో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిం దన్నారు. ప్రజల్లో ఎదుర్కోవాల్సిన ఇబ్బందులను గుర్తించి ఉన్నతాధికార దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టను న్నట్లు ఆయన తెలిపారు.

# పంచాయతీ రాజ్ నియోజకవర్గ ఉద్యోగుల సంఘం కమిటి ఏకగ్రీవం



శింగనమల,మేజర్ న్యూస్ : రాష్ట్ర పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం శింగనమల నియోజకవర్గ యూనిట్ ఎన్నికలు శింగనమల ఏంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరం నందు నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికలలో నియోజకవర్గ కార్యవర్గమును,సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ఏంఈఓ నరసింహ రాజు వ్యవహరించారు. శింగనమల నియోజకవర్గ కార్యవర్గ సంఘ అధ్యక్షులుగా గార్లదిన్నెలో పరిపాలన ఆధికారిగా విధులు నిర్వహిస్తున్న ఇ. బాబా ఫక్రుద్దీన్,ఉపాధ్యక్షులుగా యన్.యం. సుబహన్, సీనియర్ సహాయకులు నార్పల,ప్రధాన కార్యదర్శిగా కె. ప్రతాప్, జూనియర్ సహాయకులు శింగనమల,సంయుక్త కార్యదర్శి యం. క్రిష్ణయ్య రికార్డు అసిస్టెంట్ సలకంచెరువు స్కూల్ , ట్రెజరర్ గా యం.నిర్మలా దేవి టైపిస్ట్ శింగనమల,జిల్లా కౌన్సిలర్ గా డి.క్రిష్ణయ్య, ల్యాబ్ అసిస్టెంట్ వెంకటాపురం స్కూల్ ,జిల్లా కౌన్సిలర్ ఎ. నరేంద్ర బాబు జూనియర్ సహాయకులు గార్లదిన్నె వీరందరు ఏకగ్రీవంగా ఏంపికైనట్లు తెలియజేశారు.తమను ఏకగ్రీవంగా ఏంపిక చేసినందుకు వారు అందరికి ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.

# అధిక వడ్డీ వ్యాపారుల ఆగడాలను అరికట్టాలి

## – సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ధర్నా




అనంతపురం రూరల్/అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: అధిక వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలు అరికట్టాలని సిపిఐ నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ సిపిఐ నగర సమితి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు మాట్లాడుతూ అనంతపురం 1వ పట్టణ స్టేషన్ పరిధిలోని బంగారు షాపులో పనిచేస్తున్న మైనార్టీ యువకుడిపై వడ్డీ దారులు దాడి చేయడం చట్టపరమైన చర్యలు లేకపోవడం.ఆటోడ్రైవర్ బాలకృష్ణపై దాడి చేసి, అతని ఇంటి మహిళలపై అసభ్యంగా ప్రవర్తించి, అతని జీవనాధారమైన ఆటోను తీసుకుపోతానంటూ బెదిరించడంపై స్పందన లో ఫిర్యాదు చేసినప్పటికీ ఆత్మ హత్యకు పాల్పడ్డా కూడా పోలీస్ చర్యలు తీసుకోలేదన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగి రవికుమార్ రూ. 50 వేలు జీతం, రూ.35 వేలు రుణం మీద 1.2 లక్షల రూపాయలు వడ్డీ చెల్లించిన తర్వాత కూడా అధిక వడ్డీదారుల వేధింపులు తాళలేక బాత్రూంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఘటనలు నగరంలో పెరిగిపోతున్న అధిక వడ్డీ దందాలు ఎంత భయంకర స్థాయికి చేరాయని స్పష్టంగా చూపిస్తున్నా,పోలీస్ శాఖ మాత్రం ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికీ నగరం లో నిర్ధయంగా ప్రజల్ని ఇబ్బంది పెడుతున్న అధిక వడ్డీ దందాలపై సిపిఐ నగర సమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోందన్నారు. మితిమీరిన వడ్డీ శాతాలతో పేద, మధ్య తరగతి కుటుంబాలను ఆర్థికంగా దోచుకుంటూ, వారి జీవితాలను నాశనం చేస్తున్న ఈ అక్రమ వ్యాపారాలను నియంత్రించడంలో పాలక వ్యవస్థ పూర్తిగా విఫలమైందన్నారు. అధిక వడ్డీ దందాలపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డి.ఎస్.పి శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, బి. రమణ, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, ఏపీ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పద్మావతమ్మ, అధ్యక్షులు పార్వతి ప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి, సిపిఐ నగర సహాయ కార్యదర్శి వి. కృష్ణుడు పాల్గొన్నారు..

# వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి పెనుకొండ అసెంబ్లీ అధ్యక్షుడిగా నరసింహమూర్తి



పరిగి మేజర్ న్యూస్: వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ పరిగి కి చెందిన 108 నరసింహ మూర్తి గారిని పెనుకొండ అసెంబ్లీ అధ్యక్షునిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు పరిగి వేణు గోపాల్ రావ్ ఆద్వర్యంలో శుక్రవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పరిగి మండలం బిజెపి అధ్యక్షుడు నరసింహ మూర్తి, ఎంపీటీసీ చంద్ర శేఖర్ రెడ్డి, వాల్మీకి బద్రీనాథ్,కొండూరు శివ, ఎన్ మూర్తి, నేతులపల్లి శ్రీనివాస్, టి డి పల్లి ప్రసాద్, గురుప్రసాద్, సురేంద్ర పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల ఎస్సీ కాలనీ లో గత కొంత కాలంగా తాగునీటి సమస్యతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఎస్సీ కాలనీలో వెంటనే తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.దీంతో అధికారులు వెంటనే స్పందించి ఎస్సీ కాలనీలో శాశ్వత పరిష్కారం చూపేలా నూతన బోరు వేయించారు. నూతన బోరులో పుష్కలంగా నీళ్లు పడడంతో హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం అయిందని ఎస్సీ కాలనీ వాసులు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ప్రత్యేక కృతజతలు తెలియజేశారు. సహకరించిన మండల అధికారులకు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా బళ్లారి వారి నూతన గృహ ప్రవేశం..

## – విచ్చేసిన జనసేన నాయకులు నగర ప్రముఖులు



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ యువ నాయకులు బళ్లారి అనిల్ కుమార్ నూతన గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతపురం బళ్లారి బైపాస్ రోడ్డు శేషాద్రి నగర్ ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద నూతనంగా నిర్మించిన స్వగృహంలోకి అశ్విని కుమార్, బళ్లారి అనిల్ కుమార్ దంపతులు వేద పండితుల మంచోచ్ఛారణల మధ్య గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు, నగర ప్రముఖులు, బలిజ సంఘాల నాయకులు, బంధుమిత్ర శ్రేయోభిలాషులు హాజరై శుభాభినందనలు తెలిపారు.

# రామ్‌చరణ్, దీక్షితను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీసు పిల్లలు 2024 – 25 సంవత్సరానికి గాను పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యున్నత మార్కుల సాధించినందుకు గాను విద్యార్థులకు ప్రోత్సాహంగా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. అందులో భాగంగా నగరానికి చెందిన ఈ.నాగేంద్ర ఏఆర్ కానిస్టేబుల్ (పీసీ. నంబర్.1000) కుమారుడు ఈ.రాంచరణ్ ఇంటర్మీడియట్ మార్కులు 973( హాల్ టికెట్ నెంబర్ 2549209946 ) కుమార్తె ఈ.దీక్షిత పదవ తరగతి నందు 529 ( హాల్ టికెట్ నెంబర్ 2525100105 )మార్కులు సాధించినందుకు గాను పదివేల రూపాయల నగదు చెక్కును అందజేశారు. ఇద్దరి విద్యార్థులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా కానిస్టేబుల్ ఈ .నాగేంద్ర ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి తరలిరండి

## – టౌన్ కన్వీనర్ ఎర్ర కేశప్ప



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ప్రారంభోత్సవానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడానికి వస్తున్న సందర్భంగా మండలం పరిధిలోని తెలుగు తమ్ముళ్లు తరలి రావాలని టౌన్ కన్వీనర్ ఎర్ర కేసి పేర్కొన్నారు ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా మండల పరిధిలో ఉన్న తెలుగు తమ్ముళు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని బుక్కపట్నం టౌన్ కన్వీనర్ ఎర్రకేసి తెలియజేశారు.

# సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి తుంగభద్ర జలాల పంపింగ్

**ఆరు మోటార్లతో నీటి పంపింగ్...**

**ప్రజలకు తాగునీటి ఇబ్బందుల్లేకుండా చర్యలు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** హెచ్ఎల్సి ద్వారా ప్రవహించే తుంగభద్ర జలాలను నింబగల్లు వద్ద ఉన్న సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి నింపేందుకు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వేగవంతమైన చర్యలు చేపడుతున్నారు. ఉరవకొండ పట్టణముతో పాటు మండలంలోని నెరమెట్ల, రాయంపల్లి, వ్యాసాపురం, నింబగల్లు, రేణుమాకులపల్లి, వెలిగొండ, బూదగవి గ్రామాల ప్రజల దాహార్తిని నింబగల్ సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో ఉన్న తుంగభద్ర జలాలే తీరుస్తూ వస్తున్నాయి. గతేడాది సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి తుంగభద్ర జలాలను నింపడంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడంతో గ్రామస్తులు తీవ్రమైన తాగునీటి అవస్థలు ఎదుర్కొన్నారు. ఈసారి తాగునీటి కష్టాలు పునరావృతం కాకుండా అధికారులు నీటి పంపింగ్ కు సమయస్ఫూర్తితో పనులు చేపడుతున్నారు. ఆరు విద్యుత్ మోటార్లతో ట్యాంకుల్లోకి నీటిని నింపేందుకు చర్యలు చేపట్టారు. 30 హార్స్ పవర్ సామర్థ్యంతో 3 మోటార్ల ద్వారా, 40 హార్స్ పవర్ సామర్థ్యంతో 2 మోటార్ల ద్వారా పాత సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి నీటి పంపింగ్ చేపడుతున్నారు. బండల చెరువులోకి 50 హార్స్ పవర్ సామర్థ్యం గల 1 ఒక మోటార్ ద్వారా పంపింగ్ చేపడుతున్నారు. పట్టణముతో పాటు మండలంలోని మరో 7 గ్రామాల ప్రజల తాగునీటి సమస్యను తీర్చేందుకు ఎస్ఎస్ ట్యాంకులను నింపాలన్న లక్ష్యంతో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సంబంధిత గుత్తేదారు, సిబ్బంది శ్రీరాములు, కుళ్లాయప్ప, తాగునీటి సరఫరా కార్మికులు కృషి చేస్తున్నారు.

# దివంగత కామ్రేడ్ శివన్న కుటుంబానికి పరామర్శ

**-ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సిపిఐ సీనియర్ నాయకులు దివంగత కామ్రేడ్ శివన్న అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం దివంగత కామ్రేడ్ శివన్న స్వగృహాన్ని ఆర్థిక మంత్రి కేశవ్ సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చి వారికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. శివన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల నిరంతరం పోరాడే వ్యక్తిని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. శివన్న కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.



# ఉద్భవలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**మహాలక్ష్మి అలంకారంలో కొలువుదీరిన ఉద్భవలక్ష్మి అమ్మవారు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ విశ్వావసు నామ సంవత్సరం శ్రావణమాసం చతుర్దశి శుక్రవారాన్ని పురస్కరించుకొని పెన్నహోబిలంలోని ఉద్భవలక్ష్మి అమ్మవారు మహాలక్ష్మి అలంకారములో భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవాలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఉద్భవలక్ష్మి మూల మూర్తికి విశిష్ట పూజలు నిర్వహించారు. వేకువ జామునే అమ్మవారికి పట్టు వస్త్రాలు, సుగంధ



పుష్పాలతో అలంకరించి మహాలక్ష్మి రూపంలో కొలువుదీర్చారు. అనంతరం ఉద్భవలక్ష్మి అమ్మవారికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. తదుపరి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి

### చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గోరంట్ల మండలంలో చోటు చేసుకుంది. ఏఎస్ఐ షేక్షావలి తెలిపిన వివరాల మేరకు మండలంలోని గుమ్మయ్య గారి పల్లి కూడలికి సమీపంలోని ఒక చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే మృతుడికి దాదాపు 35 నుండి 45 సంవత్సరములలోపు వయసు ఉంటాదని చేతి పై అమ్మ ఏఎస్ అని, మరియు పాము పచ్చబొట్టు వేసుకున్నాడని, ప్యాంట్ మరియు షర్ట్ ధరించాడన్నారు. అయితే మృతుడి వివరాలు తెలియ రాలేదని కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మృతుడి వివరాలు తెలిసిన వారు గోరంట్ల పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తెలిపారు.

## ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

**కడపలో ఆగస్టు 25, 26వ తేదీల్లో శిక్షణ తరగతులు**

**పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆగస్టు 25, 26వ తేదీల్లో కడప కేంద్రంగా జరిగే ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను సమాఖ్య ప్రతినిధులు జయప్రదం చేయాలని అనంతపురం జిల్లా అధ్యక్షులు నందు పిలుపునిచ్చారు. ఏఐఎఫ్ డీఎస్ శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను ప్రతినిధులు శుక్రవారం ఉరవకొండలో విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై శిక్షణ తరగతుల్లో విద్యార్థులను సైద్ధాంతికంగా అవసరమైన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజులపాటు జరిగే శిక్షణా తరగతులకు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి రావాలని నందు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకులు తరుణ్, వంశీ, మధు, శివకృష్ణ, సూర్య, వెంకీ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పూజలు



**చెన్నై కొత్తపల్లి మేజర్ న్యూస్:-** మండలం లోని పలు గ్రామాలలో మహిళలు భక్తిశ్రద్ధలతో.శ్రావణ మాసంలో వచ్చేశుక్రవారం పురస్కరించుకుని మహిళలు వరలక్ష్మీ వ్రతం ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం ఉదయాన్నే మహిళలు మహిళలు తలంటి స్నానం చేసి ఇంటి ముందు ముగ్గులు వేశారు.ఇంటిలో దేవుని గది నందు వేదికను ఏర్పాటు చేసుకున్నారు వేదిక పైన కలశంపై టెంకాయ ఉంచి అమ్మవారి ప్రతిమను వివిధ రకాల పూలు ఆభరణాలతో అందంగా అలంకరించారు.భక్తిశ్రద్ధలతో వండిన నైవేద్యం అమ్మవారికి సమర్పించారు అమ్మవారి పూజకు చుట్టుపక్కల ముత్తైదువు మహిళలను ఆహ్వానించారు తదుపరి ముత్తైదువులకు పసుపు కుంకుమ రవిక తోపాటు తీర్థప్రసాదాలను అందజేశారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**రాప్తాడు మేజర్ న్యూస్ :** రాప్తాడు మండలంలో నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ అధికారి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 132 ధర్మవరం సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా నేడు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతున్నదని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## 10న ఉచిత గుండె వైద్యశిబిరం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆశీర్వాదంతో గోరంట్ల పట్టణంలో ఈ నెల 10వ తేదీన ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు టిడిపి పార్టీ యువ నేత నిమ్మల శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి బి.సి. వెల్ఫేర్, చేనేత మరియు వస్త్రాల శాఖా మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేశామని నిమ్మల శ్రీధర్ పేర్కొన్నారు వైద్య శిబిరంలో అందించే బ్లడ్ షుగర్/ బి.పి. / ఇ.సి.జి. / 2డి ఎకో చేయబడును. ఈ నెల 10 తారీకున ఉ 10గంటల నుండి 2గంటల వరకు బాలుర ఉన్నత పాఠశాల నందు, నిర్వహించే వైద్య శిబిరన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం పూజలు



తాడిమర్రి ,మేజర్ న్యూస్ : శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాన్ని మండలం లో మహిళలు ఘనంగా నిర్వహించారు. సర్వశుభాలు, సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు కలగాలని కోరుతూ మహిళలు తమ ఇళ్లలో ప్రత్యేక పూజలు, అలంకరణలు చేసి లక్ష్మీదేవిని ఆరాధించారు.శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు ఈ వ్రతం చేయడం ఆనవాయితీ.మండలంలోని వివిధ దేవాలయాల్లో కూడా వరలక్ష్మి వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయాలను రంగురంగుల పూలతో, విద్యుద్దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా భజన కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు కూడా నిర్వహించారు.

## తేనెటీగల దాడిలో మేకల కాపరి మృతి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో నివాసం ఉంటున్న ఆంజనేయులు (62) అనే వ్యక్తి మేకలు కాయడానికి వెళ్లి తేనెటీగల దాడిలో శుక్రవారం మృతి చెందాడు. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తనకున్న మేకలను గౌడలేఅవుట్ లో మేపుతున్న క్రమంలో మేకల కోసం రావిఆకులు కోస్తుండగా, అందులో ఉన్న తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేయడంతో అక్కడికక్కడే స్పృహ కోల్పోయాడు. స్థానికులు గుర్తించి రాయదుర్గం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షలు జరిపిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య వసంతమ్మ, ఇద్దరు కూతుళ్ళు, కుమారుడు ఉన్నట్లు తెలిపారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబసభ్యులు కన్నీరు, మున్నీరుగా విలపించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## జనసేన విశ్వనాథ్ ఔదార్యం..

**గో సేవ.. వానరుసేవ.. యాచకులకు అన్నదానం..**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ జనసేన పార్టీ నగర కార్యదర్శి కొత్తచెరువు విశ్వనాథ్ (స్వామి) మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. శ్రావణ శుక్రవారం ఆయన అనంతపురం గోశాలలో గోసేవతో కార్యక్రమాన్ని ప్రారంభించి.. పెన్నాహోబిలం, ముచ్చుకోట, కనుమ, బుక్కరాయసముద్రం దేవరకొండ, సింగనమల దుర్గాంజనేయ స్వామి దేవాలయం తదితర ప్రాంతాల్లో వానరులకు అరటి పండ్లు, తాగునీటిని అందించారు. అనంతరం యాచకులకు భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో పవన్, సాయి కృష్ణ, మల్లికార్జున, ఓబులేసు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## అడవులలో సీతాఫల్ కానుగ విత్తనాలు నాటిన హార్ట్ టు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది



కదిరి, మేజర్ న్యూస్:పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకాన్ని హార్ట్ తూ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ చేపడు తోంది. గత రెండు రోజులుగా కదిరి ప్రాంతంలో భారీ వర్షం కురవడంతో శుక్రవారం కదిరి మండలంలోని చవిటి తండా సమీపంలో అడవులు, బీడు భూములు, గుట్టల్లో 30 కిలోల కానుగ, 20 కిలోల సీతాఫల్ విత్తనాలను నాటినట్లు సంస్థ అధ్యక్షుడు మూడే రవి నాయక్, ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీదేవిని తెలిపారు. మానవ మనుగడకు వృక్షాలు ఎంతో అవసరం అని అందులో భాగంగానే పర్యావరణాన్ని పెంపొందించాలన్న లక్ష్యంతో సామాజిక బాధ్యతగా అడవుల లో విత్తనాలు నాటినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షానికి నేల కూలిన వృక్షం



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలో గురు వారం రాత్రి భారీ వర్షం కురిసింది. వర్షానికి మండలంలోని దొన్నికోట గ్రామంలో రచ్చకట్ట దేవాలయం లో ఉన్న ఓ పెద్ద వృక్షం నేల కూలింది. సుమా రు దీని వయసు 80 సంవత్సరాల పైబడి ఉండవచ్చునని గ్రామ స్తుల సమాచారం తెలిపారు. దేవా లయం ప్రాంగణంలో రచ్చ కట్టపై ఉండ దంతో ప్రజలకు ఎంత సౌకర్యంగా ఉండేదని తెలిపారు. ఏది ఏమైనా దాదాపు నెలన్నరకు పైగా వర్షం కోసం మండల ప్రజలు ఎదురుచూశారు. వర్షం కురవడంతో ప్రజలు వకింత సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.

## హాస్టల్ వార్డెన్ల పర్యవేక్షణ లోపం..

కదిరి టౌన్, మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లాలో ఉన్న బీసీ హాస్టల్ అదనంగా బాధ్యతలు అప్పగించడంతో వారు విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారని జి వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షు డు రాంప్రసాద్ నాయక్ ఆరోపించారు. ఈ కారణంగా విద్యార్థులకు హాస్టల్ల సక్రమంగా భోజనం, చికెన్ తదితరాలను వడ్డించడం లేదని ఆరోపించారు. ప్రభు త్వం మాత్రం మెనూ ప్రచారం భోజనం వడ్డించాలని పేర్కొంటుందని కానీ ఆచరణ లో మాత్రం శూన్యంగా ఉందని వాపోయారు. అధికారులు స్పందించి ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం తోపాటు, వార్డెన్లు సక్ర మంగా వెళ్లి నిర్వహిం చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణ సమీపంలోని కుటాగుల్ల వద్దనున్న 132 కేవి విద్యుత్ ట్రాన్స్కో సబ్ స్టేషన్, 33 కెవి లో మెయిం టెనెన్స్ మరమ్మతుల కారణంగా నేడు (శనివారం) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 4 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కదిరి విద్యుత్ డి ఈ మోసెస్ తెలిపారు. కదిరి మండలం , కదిరి మున్సిపాలిటీ ముది గుబ్బ ,తలుపుల, గాండ్లపెంట, ఎన్ పి కుంట, అమడగూరు, ఓ డి సి, నల్లమాడ మండలాల నందు ఈ 9 గంటలు విద్యుత్ సరఫరాలో అంత రా యం ఉంటుంది రైతు లు, వినియోగదారులు సహక రించాల్సిందిగా కోరారు.

## భక్తరహళ్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ ఏర్పాటుకు నోటిఫికేషన్

మడకశిర, మేజర్ న్యూస్:శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర మండలంలో ప్రసిద్ధి చెందిన భక్తరహళ్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి జిల్లెడగుంట శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానాల కమిటీ ఏర్పాటుకు నోటిఫికేషన్ వెలువడినట్లు దేవాదాయ శాఖ ఈవో నరసింహారాజు తెలిపారు. ఆసక్తి కల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 25వ తేదీ లోపల జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయానికి పంపాలన్నారు.

## బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ...



నల్లమాడ, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చే వాగ్దానాలు గ్యారెంటీ.. మోసం చేయడంలో ప్రావీన్యుడని శుక్రవారం మండలంలోని వంకర కుంట గ్రామంలో మండల కన్వీనర్ చిట్టి బాల ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావ డానికి అనేక వాగ్దానాలు ఇచ్చి అవి అమలు పరచడములో ప్రజల ను మోసం చేస్తున్నా రని విమర్శించారు. అందుకోసం ఈ నాలుగు సంవత్సరాల పాలనలో ప్రజలు చంద్రబాబు పాలన మోసాలు గురించి తెలుసుకోవాలన్నారు. అందుకోసం నాయ కులు, కార్యకర్తలు గ్రామాలలో తెలుగు దేశం పార్టీ చేపడు తున్న కార్యక్రమాలు, ప్రజలకు చేస్తున్న మోసాలపై వైఎస్ ఆర్సిపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించి తెలియ జేయవలసిన అవస రం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పొరకల వెంకటరమణ, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు కుల్లాయి నాయక్, సర్పంచ్ కుళ్లాయప్ప, లింగమూర్తి ,బొజ్జ నాయక్, ఎంపీటీసీలు ఆయా గ్రామాల నాయకులు ఓబిరెడ్డి, నాగరాజు నాయుడు, షంషేర్, నాగార్జున రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి , సూర్య నారాయణ, చంద్రహాస్ రెడ్డి, సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయం లో శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హుస్సేన్ భాషా సాబ్ కు తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హజ్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ముస్లిం మైనార్టీల కోసం జామియా మసీదు కు రూ.2.5 కోట్లు మంజూరు చేయిం చడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా ముస్లింలకు రాష్ట్రస్థాయి పదవులు కేటాయించడం, ముస్లింల పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ లు ముస్లింలు అభివృద్ధి సంక్షేమం కొరకు వివిధ ప్రణాళికలు చేస్తున్నారని ,త్వరలోనే దుల్హన్ పథకం అమలు చేస్తారని ,మక్కా బయలుదేరే విషయంలో హజ్ యాత్రికులు తగు సూచనలు పాటించాలన్నారు. విజయవాడ విమానాశ్రయం నుంచి వారి ప్రయాణాన్ని ప్రారంభిస్తే వారికి ఖాతాలో లక్ష రూపాయలు జమ అవుతుందని ఈ అవకాశాన్ని హజ్ యాత్రికులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ.రమేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ , రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు బాబా ఫక్రుద్దీన్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అనిల్ కుమార్ ,మైనారిటీ పట్టణ అధ్యక్షులు ఎన్ అస్మతుల్లా, కౌన్సిలర్ ఆయూబ్ ,నాయకులు నజీర్ అహ్మద్, దాదాఖాన్ ,అమీన్ ,ఫక్రుద్దీన్, భాషా ,అన్వర్ , ఫాజిల్ మహబూబ్ భాషా, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగరోజు విద్యాసంస్థలు తెరిచారు

### – సెలవు రోజుల్లోనూ విద్యార్థులను వదలని యాజమాన్యాలు



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి అంటూ విద్యాశాఖ అధికారులను కోరిన పీ డీ ఎస్ యు జిల్లా అధ్యక్షులు బాబావలి హిందూపురం పట్టణంలో బీసీ హాస్టల్లో విద్యార్థి సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ రోజు నుంచి మూడు రోజుల పాటు ప్రభుత్వ సెలవులు ఉన్నాయని ఈ ప్రభుత్వ సెలవు రోజులలో కార్పొరేట్ ,ప్రైవేటు విద్యాసంస్థలు సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెలవు రోజులలో విద్యార్థులకు తరగతుల నిర్వహించడం వల్ల విద్యార్థులకు మానసిక ఆవేదనకు గురవుతారని కనుక సెలవు రోజులలో ఏ విద్యాసంస్థలు కూడా నిర్వహించకూడదని రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు తెలిపినప్పటికీ వాటిని పాటించకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారని ఈ చర్యలను మార్చుకోవాలని సెలవు రోజులలో ఎలాంటి తరగతులు నిర్వహించకూడదని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే అలాంటి విద్యాసంస్థల ముందు ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి జిల్లా సహకారదర్శి భగత్ రాజు పట్టణ నాయకులు అనుదీప్ నాజీర్ మహేష్ నవీన్ తిమ్మరాజు గంగరాజు పాల్గొన్నారు.

## వర్షంనీటి నిల్వతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు

### – రోడ్డు ఎత్తు పెంచితే సమస్య పరిష్కారం

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : మున్సిపల్ పరిధిలోని కుటాగుల్ల లోని పులివెందుల కు వెళ్లే మలుపులో పెద్ద ఎత్తున వర్షపు నీరు నిల్వ ఉంటుంది. చిన్నపాటి వర్షం కురిసినా నీరంతా రోడ్డుపైకి చేరుతోంది. తద్వారా పులివెందుల, తలుపుల తోపాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు, హొటల్ల నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పులివెం దులకు వెళ్లే రోడ్డు కొంచెం ఉండ దంతో.. వర్షపు నీరంతా మలుపు లోకి వచ్చి చేరుతోంది. కారణంగా ద్విచక్ర వాహనదారులు, ఆ ప్రాంతంలో బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు, హొటల్ నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షం కురిసిన ప్రతిసారి ఇక్కడ పెద్ద ఎత్తున వర్షపు నీరు నిల్వ ఉంటుందని ఈ కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కుటాగుళ్ళ వాసుల సైతం వాపోయారు. ప్రధానంగా మలుపు లో సైతం నీటి నిల్వ కారణంగా రోడ్డు సైతం దెబ్బతింటుందని, మలుపులో ఇప్పటికే పెద్ద గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు. మలుపు ప్రాంతంలో రోడ్డును ఎత్తు పెంచితే నీటి నిల్వ ఉండదని వచ్చిన వర్షపు నీరు అంతా.. రోడ్డు దాటుకొని పొలాల్లోకి వెళ్తుందని తద్వారా సమస్య ఉండదని గ్రామస్తులు తెలిపారు. మున్సిపల్ అధికారులు, ఆర్అండ్ బి అధికారులు స్పందించి వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని ప్రయాణికులు సైతం కోరుతున్నారు.



## నిడిమామిడమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జమ్మాని పల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ నిడిమామిడమ్మ దేవస్థానంలోని అమ్మవారికి శుక్రవారం వర లక్ష్మీ వ్రతం పండుగ సందర్భంగా ఆలయ అర్చకులు గ్రామస్తుల తో కలిసి ఉదయాన్నే అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అర్చకులు అమ్మవారిని అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానానికి వచ్చిన భక్తులకు అర్చకులు మహా మంగళహారతిని ఇచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం వేడుకలు



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని చౌడేశ్వరి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత వేడుకలను మహిళా భక్తులు పెద్ద ఎత్తున నిర్వహించారు. దేవాలయం ఆలయ కమిటీ ధర్మకర్త పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ నెలలో చౌడేశ్వరి దేవి ఆలయ ధర్మకర్తగా ఎన్నిక కావడం జరిగింది. చౌడేశ్వరి దేవి అమ్మ వారి ప్రతి సంవత్సరం చౌడేశ్వరి జయంతిని అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరుగుతుం దన్నారు.అదేవిధంగా అన్నదాన కార్యక్ర మంలో చేయడం జరుగుతుందని, 2025 లో చౌడేశ్వరి దేవి రథోత్సవానికి రథం తయారు చేయ డం జరుగుతుందని, రథోత్సవానికి పురవీధులు కూడా చౌడేశ్వరి దేవి వ్రతము పోవడా నికి దారికి అడ్డంకులు ఉన్న బిల్డింగులను అంగళ్లను తొలగిం చడం జరుగుతుందని, పురుషోత్తం రెడ్డి తెలియజేశారు.

# 11 నుంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు

## - ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం - రోగులు సద్వినియోగం చేసుకోండి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఈనెల 11వ తేదీ నుంచి అన్ని అత్యవసర వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం తెలి పారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ప్రత్యే కంగా మీడియా సమావేశాన్ని నిర్వహించి వివరా లను వెల్లడించారు. రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యు కషన్ డిఎమ్ఈ డాక్టర్



నర్సింహం ఆదేశాల మేరకు ఆయా విభాగాల వారితో ప్రత్యేకంగా వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని ఆయన తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ కు ఉత్తర్వులను కూడా అందించామని తెలిపారు. వీటిలో భాగంగా క్యాజువాలిటీ విభాగాన్ని ఎలాంటి అంతరా యం లేకుండా 24/7 అందుబాటులో ఉంచేందుకు సంబంధిత వైద్యులను కేటాయించడం జరిగిందన్నా రు. 11వ తేదీ నుంచి న్యూరో సర్జరీ తోపాటు అత్యవసర వైద్య సేవలను కూడా అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదాలు అత్యవసర వైద్య సేవల కోసం సూపర్ స్పెషాలిటీకి రోగులు వెళ్లవచ్చని సూచించారు. వీటికి సంబంధిం చి ఆయా విభాగాలకు సంబంధించిన వైద్యులు వైద్య సిబ్బంది ఇతర సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆయన తెలియజేశారు. ఈ వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పేదలకు కష్ట సమయంలో ఆదుకుంటున్న సీఎంఆర్ఎఫ్ ఫండ్స్

## - నియోజకవర్గంలో 34 మందికి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గంలో 34మందికి రూ. 20లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూ రు కాగా, ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురం రూరల్ మండలా నికి చెందిన 9మంది లబ్దిదారులకు రూ. 5లక్షల 76వేల రూపాయలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆత్మకూరు, అనంత రూరల్, రాప్తాడు మండలాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు, 12లక్షల, 10వేల రూపాయలు, అలాగే రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన 15 మంది లబ్ధిదా రులకు 7లక్షల 90వేల రూపాయల చెక్కులు మంజూర య్యాయి. శుక్రవారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఏవైనా పెద్ద జబ్బులు



వచ్చిన సమయంలో ఆరోగ్యశ్రీ వర్తించక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంటారన్నారు. ఇలాంటి వారి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా వ్యవహరిస్తున్నారన్నారు. అడిగిన వెంటనే సీఎంఆర్ఎఫ్ మంజూరు చేస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పటికే ఎంతో మందికి ఈ విధంగా సాయం అందిందన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు సునీత తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన టీ 20 క్రికెట్ టోర్నమెంట్

మడకశిర,మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అభిమన్యు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అదేవిధంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డా..శ్రీనివాస్ మూర్తి, అర్బన్ సిఐ నగేష్ బాబు, న్యాయవాది రాధాకృష్ణ, మల్లికార్జున, డా.కృష్ణ మూర్తి, మండల కన్వీనర్ నాగరాజు హాజరయ్యారు. అనంతరం ఈ టోర్నమెంట్లో భాగంగా మొదటి మ్యాచ్ మడకశిర బీస్ట్ క్రికెటర్స్ జట్టు అదేవిధంగా హిందూపురం జట్టు పోటీ పడ్డాయి. బ్యాటింగ్ చేసి న మడకశిర బీస్ట్ క్రికెటర్స్ జట్టు 18.1 ఓవర్లకే 121 పరుగులకు జట్టు ఆ లౌట్ అయ్యింది. అనంతరం బ్యాటింగ్ చేసిన హిందూపురం జట్టు 15.1 ఓవర్లలో125 పరుగులు చేసి లక్ష్యాన్ని చేదించి విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా సల్మాన్ ఖాన్29 బంతుల్లో 36 పరుగులు చేసి, బౌలింగులో నాలుగు ఓవర్లకు రెండు వికెట్లను సాధించారు. అనంతరం మధ్యాహ్నం రెండవ క్రికెట్ మ్యాచ్ లో భాగంగా మడకశిర స్టార్స్ జట్టు అదేవిధం గా మడకశిర 11 జట్లు తలపడగా మొదటగా బ్యా



టింగ్ చేసిన మడకశిర స్టార్స్ జట్టు 19.2 ఓవర్లలో 149 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన మడకశిర 11 జట్టు లక్ష్యచేదనలో భాగంగా 19.2 ఓవర్లకే 120 పరుగులకే జట్టు ఆలౌట్ కావడంతో మడకశిర స్టార్స్ జట్టు 29 పరుగులతో విజయం సాధించింది.

ఈ మ్యాచ్లో మ్యాచ్ గా మడకశిర స్టార్స్ జట్టు బౌలర్ వెంకట సాయి2.2 ఓవర్లలో మూడు వికెట్లను సాధించారు. అభిమన్యు యూత్ అసోసియేషన్ నిర్వాహకులు నాగేంద్ర అదే విధంగా సభ్యుల ఆధ్వర్యంలో క్రీడా కారులకు భోజన వసతి కల్పించారు.

ఈ కార్యక్రమంలో,అసోసియేషన్ సెక్రటరీ నాగేంద్ర, రిపోర్టర్ వేణు, చార్లెస్ నాగరాజు, రామచంద్ర, పూజారి రామాంజి,జల్లు సురేష్, ఎంపీ కృష్ణ, .హే మంత్ కుమార్, నరేంద్ర, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున మొదటి మ్యాచ్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి, అర్బన్ సీఐ నాగేష్ బాబు, న్యాయవాది రాధాకృష్ణ, అభిమన్యు యూత్ అసోసియేషన్ నిర్వా హకులు నాగేంద్ర, మండల కన్వీనర్ నాగరాజులు టాస్ వేసి ప్రారంభించారు. అభిమన్యు యూత్ అసోసియేషన్ నాగేంద్ర , సభ్యుల ఆధ్వర్యంలో క్రీడాకారులకు భోజన వసతి కల్పించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు,
ఓడి చెరువు

# హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ పనుల పరిశీలన..

## - జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ నందు యుద్ధ ప్రాతిపదికన జరుగుచున్న పనులను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పరిశీలించారు. శుక్రవారం కలెక్టర్ టి ఎస్ చేతన్ ప్యాకేజి -4 లోని సొరంగం చివరి భాగం నందు జరుగు పనులను పరిశీలిం చి శరవేగంగా పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సొరంగం లోపలికి సుమారుగా 600మీ. మేరకు వెళ్లి పనులను పరిశీలించారు. సొరంగంలో ఎంత మేరకు మట్టి పని, ఎస్ఎఫ్ఆర్సి మరియు లైనింగ్ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పుంగనూరు బ్రాంచ్ కాలువ మరియు కుప్పం బ్రాంచ్ కాలువకు నీరు పంపుటకు సిద్ధంగా ఉండాలన్నారు. కాలువ కాలువ గట్టున ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ పనులు ఆగష్టు -15 లోపల పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హంద్రీనీవా సుజల స్రవంతి ఎస్సీ రాజా స్వరూప్ కుమార్ , ఈఈ మురళి ,ఇరిగేషన్ అధికారులు మరియు బి ఎస్ ఆర్ ఏజెన్సీ డైరెక్టర్ జి. పూర్ణ ప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ లు పాల్గొన్నారు.



## మాతృశ్రీ వృద్ధాశ్రమంలో అన్న,వస్త్రదానం




అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలోని గుండువారిపల్లి పంచాయతీ గాజులపల్లి గ్రామం వద్ద నున్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం లో శుక్రవారం తలుపుల మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన గంగిరెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, కుమార్తెలు , నాగ శిల్ప ధనలక్ష్మి, శ్రీ తేజ, శ్రీ నిధి, గీతారెడ్డి, కుమారులు రామాంజి లు ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు చీరలు, పంచులు, టి షర్ట్, షార్ట్స్ అందజేశారు. ఆపై వృద్ధులకు అన్నదానం చేశారు. తమ వంతు సహా యం ఎల్లవేళలా చేస్తామని తెలియజేశారు. ఆశ్రమ నిర్వా హకు రాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ గంగిరెడ్డి కుటుంబ సభ్యులు ఎల్ల వేళలా సుఖసంతోషాలతో ఉండాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నా మని, ఆత్మ శాంతి చేకూర్చాలని ఆశ్రమం తరఫున ఆ దేవుని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వానరానికి అంత్యక్రియలు



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం సేవామందిర్ కూడలిలో శుక్రవారం గుర్తు తెలియని వాహనం ఢీకొని వానరం మృతి చెందినది. చనిపోయిన వానరాన్ని అలాగే వదిలేయకుండా ఖననం చేయాలని భావించిన స్థానికులు వానరం మృతదేహానికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి పక్కనే ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో గుంత తవ్వి హిందూ సంప్రదాయం ప్రకారం ఖననం చేశారు. ఈ సందర్భంగా జై శ్రీరామ్, జై శ్రీరామ్ అంటూ రామ నామ స్మరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి వాసుదేవరావు, సీనియర్ జర్నలిస్ట్ గిరీష్ కుమార్, ఛత్రపతి శివాజీ యువ సేన నాయకులు బంగారు చంద్ర, సోము,చేతన్ స్వామి,సంజీవ మూర్తి,బాబు ప్రసాద్, రాము, లోకేష్, హర్ష పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పిన మార్పు రాదా?

### - దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గత ఐదేళ్లలో ఎస్సీ,ఎస్టీ ప్రజల పై ఉత్తుత్తి ప్రేమలు కురిపించిన అప్పటి సీఎం వైయస్ జగన్... ఎన్నికల్లో ఆ ఎస్సీ ,ఎస్టీ చీదరించుకొని వైయస్ జగన్ ను ఘోరంగా ఓడించి న... బుద్ధి రాలేదని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఎంతోమంది ఎస్సీ ,ఎస్టీలపై దాడులు, హత్యలు జరగా యని, నిందితులపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం .. రక్షణ కల్పించిందని విమర్శించారు. దళిత డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాడి ముద్ర వేసి చంపేశారని, దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి ఇంటికి డోర్ డెలివరీ చేశారని, ఇంతకంటే ఘోరమైన సంఘటనలు ఉంటాయా అని ప్రశ్నించారు. అధికారం పోయినా దళితులపై దమనకాండ ఆపడంలేదన్నారు. ఇటీవల తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి తనయుడు అభినయ్ రెడ్డి కార్యాలయంలో పవన్ అనే దళిత యువకుడిని చితకబాదడం చూస్తుంటే ఇంకా ఎంతమంది దళితులను ఇలా వారి జీవితాలతో చెలగాటం ఆడుతారని ప్రశ్నించారు. వైసీపీ చేస్తున్న అరాచకాలను దళిత ,గిరిజన సంఘాల గమనించాలని ఏపీ ముత్యాలు కోరారు.

## నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ యూనిట్లు 50కి పెంపు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు

తాడిమర్రి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ యూనిట్లను 50కి పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా నాయీ బ్రాహ్మణ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ నిర్ణయం తమ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుస్తుందని, వృత్తిని కొనసాగించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. గతంలో నాయీ బ్రాహ్మణులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తుండగా, ఇప్పుడు ఆ పరిమితిని 300 యూనిట్లకు పెంచింది. అంటే, అదనంగా మరో 50 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను వారికి అందజేయనుంది. ఈ పెంపువల్ల విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండే సెలూన్ షాపుల యజమానులకు పెద్ద ఊరట లభించనుంది. రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ, "ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకం. విద్యుత్ బిల్లుల భారం తగ్గడం వల్ల మా కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతాయి. ముఖ్యమంత్రి గారికి మరియు ప్రభుత్వానికి మా సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం," అని అన్నారు. మండలంలో నాయీ బ్రాహ్మణులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. పుల్లనారాయణ పల్లికి చెందిన శ్రీనివాసులు మాట్లాడుతూ, మా షాపులో హెయిర్ డ్రయ్యర్స్, ఎసి లు ఇతర పరికరాలు ఎక్కువగా వాడతాం. ఈ పెంపుతో మాకు నెలకు దాదాపు రూ. 500 నుండి రూ. 1000 వరకు ఆదా అవుతుంది," అని తెలిపారు.

# కామ్రేడ్ ఎంవి రమణ ఆశయాలను కొనసాగిస్తాం

### - ప్రథమ వర్ధంతి సభలో వక్తలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కమ్యూనిస్టు పార్టీల ఐక్యత కోసం పరితపించిన సిపిఐ సీనియర్ నాయకులు దివంగత కామ్రేడ్ ఎం వి రమణ ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ కొనియాడారు. కామ్రేడ్ ఎం.వి రమణ మొదటి వర్ధంతి సభను శుక్రవారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణస్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి, ఎంవి రమణ కుమారుడు ప్రముఖ న్యాయవాది వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ కామ్రేడ్ ఎంవి రమణ పేద కష్టజీవుల సమస్యల కోసం వాటి పరిష్కారం కోసం పరితపించరన్నారు. ఆనాటి కాలంలోనే విశాఖ ఉక్కును ఆంధ్రప్రదేశ్లో నెలకొల్పాలని జరిగిన పోరాటంలో విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నడిపిన విశాఖ ఉక్కు ఉద్యమనికి కన్వీనర్ గా వ్యవహరించారని, నాటి ఉద్యమ ఫలితంగానే నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖ ఉక్కు పరిశ్రమ ఉందని తెలిపారు. పేద ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ కమ్యూనిస్టు పార్టీ జెండా ఉండాలని ఆకాంక్షించేవారన్నారు. విద్యార్థి యువత నాయకులను ఉద్యమాల వైపు ప్రోత్సహించేవారని కొనియాడారు. పార్టీలో పనిచేస్తున్న కార్యకర్తలను వ్యక్తిగతంగా వారి సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలబడేవారని, ఆయన జీవితకాలం కమ్యూనిస్టులు ఐక్యం కావాలని బలంగా కోరుకున్నారని తెలిపారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి మాట్లాడుతూ పేద ప్రజల కోసం తన సొంత భూములను దానం చేసిన గొప్ప వ్యక్తి ఎంవి రమణ అని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ఆయన ముందుకు సాగే వారని, పార్టీలో నేటితరం నాయకులకు ఎం.వి.రమణ ఆదర్శమని, నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రమణ, సి.లింగమయ్య, రాజేష్ గౌడ్ ,సంతోష్ కుమార్ ,పద్మావతి, నాగరాజు, సిపిఐ రాష్ట్ర నాయకులు జాన్సన్ బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, సిపిఐ నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు ,నగర కార్యవర్గ సభ్యులు అల్లిపీరా, టీవీ టవర్ శ్రీనివాసులు, చాంద్బాషా, రాజు ,నాగప్ప ఏఐఎస్ఎఫ్ మంజునాథు ,ఏఐవైఎఫ్ శ్రీనివాస్, మహిళా సమైక్య యశోదమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి మాటునా అవినీతి : సిపిఐ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా గత ఏడాది కాలంగా చేపట్టిన ఉపాధి హామి, 15వ ఆర్థిక సంఘం నిధులు, పల్లె పండుగ కార్యక్రమాల ద్వారా చేపట్టిన అభి వృద్ధి పనులలో పెద్ద ఎత్తున అవినీతి జరిగి నట్లు సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలి పారు. మండల వ్యా ప్తంగా ప్రజల సౌకర్యార్థం నూతన సచివా లయాల నిర్మించిన వాటిని వినియోగించకుండా అద్దె భవనా లలో కొనసాగిస్తూ వాటి నిర్వహణ పేరిట పెద్ద ఎత్తున నిధులు కాజేస్తున్నారని, సచివాలయంలో విధులు నిర్వహించాల్సిన సిబ్బంది సక్రమంగా విధులకు హాజరుకా కుండా తాళాలు వేస్తున్నారన్నారు. తద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. పేద ప్రజలకు ప్రభు త్వం ప్రతినెలా మంజూరు చేస్తున్న సామాజిక పింఛన్ల సొమ్మును కొన్ని పంచాయతీలలో సిబ్బంది స్వాహా చేశారని, వీటి పై ఫిర్యాదులు అందు తున్న సంబంధిత అధికారులు చర్యలు చేపట్టలేదన్నారు. వీధి లైట్ల ఏర్పాటు, పారిశు ద్ధ నివారణ చర్యలు, డ్రైనేజీ, పైపులైలా మరమ్మత్తులు, జంగి ల్ క్లియరెన్స్, స్మశాన వాటికల క్లీనింగ్, తాగునీటి బోరుల మరమ్మత్తు, నూతన బోర్ల ఏర్పాటులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. వీటిపై ఆరోపణ వస్తు న్న అధికారులు చర్యలు చేపట్టడం లేదన్నారు. మండ లంలో పంచాయతీ రాజ్ విభాగంలో పెద్ద ఎత్తున అవినీతి ఆరో పణలు వస్తున్న సంబంధిత అధికారు లు కూటమి, నాయ కులు చర్యలు తీసుకోవడం లేదని వీటిపై అనుమానాలను ఆయన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా చేపట్టిన ఈ అభివృద్ధి పనులలో కోటి రూపాయలకు పైగా అవినీతికి పాల్ప డినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. వీటిని పరిశీలించా ల్సిన అధికారులు, కూటమి నాయకులు నిర్లక్ష్యం వహిస్తున్నార న్నారు. ఈ అవినీతి ఆరోపణలపై సమగ్ర నివేదికతో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆ యన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిప్ప య్య, ఈశ్వర్, ఆ దెబ్బ, వెంకట రాముడు, రమేష్ నాయుడు, రామకృష్ణ. కొండయ్య, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి సంస్థను కాపాడుకునేందుకు పోరాటం ఉధృతం చేస్తాం

### - ఎల్ఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందల రమేష్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆర్డిటి సంస్థను కాపాడుకునేందుకు ఉమ్మడి అనంతపురం జిల్లా దళిత, గిరిజన ప్రజలతో కలిసి ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ఎల్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందల రమేష్ పేర్కొన్నారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని గురువారం కళ్యాణదుర్గం పట్టణంలో ఎల్ ఆర్ పి ఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు నాయకులను అరెస్ట్ చేశారు. ఈ ధర్నాలో రాష్ట్ర అధ్యక్షులు మందల రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా పేద ప్రజలకు సొంత ఇల్లు నిర్మాణాలు, వారి పిల్లలకు ఉచిత విద్య, ఆస్పత్రిలు కట్టించి వైద్యం అందించి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర ఆర్ డి టి సొంతమని పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డిటి సంస్థ కట్టించిన ఇళ్లల్లోనే నేటికీ వేల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని కొనియాడారు. పేద కుటుంబాలకు భరోసా ఆర్డిటి సంస్థ ఇచ్చిందని, అలాంటి ఆర్డిటి సంస్థ సేవలు యధావిధిగా కొనసాగించేలా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలోనే బిజెపి ఎంపీలు ఆర్ డి టి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ చేసేలా చర్చ జరపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అక్కులప్ప, ఎల్ ఆర్ పి ఎస్ నాయకులు మారెన్న, ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు లక్ష్మణమూర్తి, మహాలింగ, రవికుమార్, మల్లేష్, సిబిటి ముద్దనాయనపల్లి తిప్పేస్వామి, రామంజి, తిమ్మరాజు, ప్రభుకర్, ముత్యాలు, కుళాయి స్వామి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.